ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయంగా LPG ధరలు గణనీయంగా పెరిగినప్పటికి, దేశంలోని ప్రజలు ప్రపంచంలోని ఇతర దేశాల కంటే తక్కువ ధరలకే వంటగ్యాస్ ను పొందుతున్నారని ప్రభుత్వం తెలిపింది.

2. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పరిశుభ్రమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పునరుద్ఘాటించారు.

3. సైక్లింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ అనే ప్రధాన సమస్యకు పరిష్కారం లభిస్తుందని కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పేర్కొన్నారు.

4. దేశంలోని కర్ణాటక, కేరళ, మహాలోని పలు ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

---------------------------

**GOVT-LPG**

అంతర్జాతీయంగా LPG ధరలు గణనీయంగా పెరుగుతున్నప్పటికి, దేశంలోని ప్రజలు ప్రపంచంలోని ఇతర దేశాల కంటే తక్కువ ధరలకే వంటగ్యాస్ ను పొందుతున్నారని ప్రభుత్వం తెలిపింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల ధరలతో పోలిస్తే భారత్ లో వంట గ్యాస్ ధర తక్కువని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారునికి ఏటా మొదటి నాలుగు రీఫిల్‌లపై

మూడు వందల రూపాయల ప్రత్యక్ష సబ్సిడీ లభిస్తుందని, దీనివల్ల వారు 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్‌కు 642 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

హోర్ముజ్ జలసంధిలో ఏర్పడిన అంతరాయాల కారణంగా గల్ఫ్ దేశాల నుండి సరఫరా తగ్గడంతో.. ఈ ఏడాది ఫిబ్రవరి, జూన్ మధ్య ఎల్‌పీజీకి ప్రామాణికమైన 'సౌదీ సిపి' దాదాపు 46 శాతం పెరిగిందని, దీనివల్ల 14.2 కిలోల సిలిండర్ సరఫరా వ్యయం 16 వందల రూపాయల పైగా చేరిందని, దీంతో ఈ ధరల పెంపు జరిగిందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, ప్రపంచ ఇంధన మార్కెట్ల ప్రభావం నుండి వినియోగదారులకు ఊరట లభించేందుకు పెరిగిన ధరలలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వమే భరించిందని పేర్కొంది. పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల వంటగ్యాస్ ధరలతో పోలిస్తే.. ఉజ్వల లబ్ధిదారులు చెల్లిస్తున్న వాస్తవ ధర ఇప్పటికీ చాలా తక్కువని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**WORLD FOOD SAFETY DAY**

ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సురక్షితమైన,పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పునరుద్ఘాటించారు. ఈరోజు ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని, ఆత్మనిర్భర్ భారత్ కు సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. మెరుగైన ఆరోగ్యం, బలమైన దేశం కోసం వంటనూనె వినియోగాన్ని **10 శాతం** తగ్గించి, సమతుల్య ఆహారాన్ని అలవర్చుకోవాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

కాగా ప్రతి సంవత్సరం జూన్ 7వ తేదీన ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థలతో పాటు వివిధ దేశాల ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, ఇతర

భాగస్వాములు కలిసి ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆహార భద్రతను సంయుక్త హక్కుగా, బాధ్యతగా స్వీకరించేందుకు, సమిష్టిగా కృషి చేసేందుకు ఈరోజు అవకాశం కల్పిస్తుంది.

**NSD**

---------------------------

**ANUPRIYA PATEL - INTERVIEW**

దేశంలో డిజిటల్ ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేసేందకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ అన్నారు. ఆకాశవాణితో మంత్రి మాట్లాడుతూ... ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద భారత్ 90 కోట్లకు పైగా విశిష్ట అభా గుర్తింపు కార్డులను తయారు చేసిందని, అలాగే 100 కోట్లకు పైగా డిజిటల్ వైద్య రికార్డులను కూడా ఈ అభా ఐడీలతో అనుసంధానించిందని చెప్పారు.

**NSD**

---------------------------

**INDIA-INDONESIA MEETING**

భారత్-ఇండోనేషియా సంయుక్త కమిషన్ సమావేశం నాలుగేళ్ల తర్వాత జరుగుతోందని, ఈ సమయంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన పురోగతి లభించిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 'ఇండియా-ఇండోనేషియా జాయింట్ కమిషన్ సమావేశానికి విదేశాంగ మంత్రి జైశంకర్, ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుగినో సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది ఇరు దేశాల మధ్య 75 వసంతాలు పూర్తి చేసుకున్నాయని గుర్తుచేశారు. రక్షణ, భద్రత, సముద్ర తీర రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఫార్మాస్యూటికల్స్, ఆహార భద్ర,త పర్యాటకం, విద్య, అలాగే సాంస్కృతిక సహకారంతో సహా.. ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలపై ఇండోనేషియాతో విస్తృత చర్చలు జరపడానికి తాను ఎదురుచూస్తున్నట్లు డాక్టర్ జైశంకర్ చెప్పారు.

**BYTE- Dr Jaishankar**

**NSD**

---------------------------

**Amith shah**

అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి జరిగే ఆర్థిక లావాదేవీలు, భవనాల నిర్మాణం, ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై మరింత కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఈశాన్య రాష్ట్రమైన త్రిపుర సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి బీఎస్ఎఫ్ త్రిపుర ఫ్రాంటియర్ ప్రధాన కార్యాలయంలో అమిత్ షా అధ్యక్షతన జరిగిన సమావేశంలో హోంమంత్రి ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల భూ రికార్డులను పరిశీలించాలని కూడా హోం మంత్రి ఆదేశించారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాపై తరచుగా ఆపరేషన్లు నిర్వహించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు దోహదపడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమిత్ షా అన్నారు.

**NSD**

---------------------------

**MANDAVIYA-CYCLING**

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ ఉదయం న్యూఢిల్లీలో జరిగిన 77వ ఎడిషన్ ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సైక్లింగ్ చేయడం వల్ల పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని, అలాగే ట్రాఫిక్ రద్దీ అనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. సైక్లింగ్ వల్ల కలిగే పలు ఆరోగ్య ప్రయోజనాలను ప్రస్తావిస్తూ... ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, ఫిట్ ఇండియా దార్శనికతను ముందుకు తీసుకెళ్లాలని డాక్టర్ మాండవీయ పిలుపునిచ్చారు.

**S/B- MANSUKH MANDAVIYA**

**NSD**

---------------------------

**NEET 2026**

నీట్ -UG 2026 పునఃపరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిందని, ముందుగానే అందుబాటులోకి వచ్చిందని సోషల్ మీడియా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రచారంలో ఉన్న వాదనలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ -ఎన్‌టీఏ ఖండించింది. విద్యార్థులు, వారి కుటుంబాల ఆందోళనను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడే ముఠాలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని సోషల్ మీడియా పోస్ట్‌లో, ఏజెన్సీ పేర్కొంది. పరీక్షా ప్రక్రియ సమగ్రత పూర్తిగా సిద్ధంగా ఉందని, అభ్యర్థులకు నిష్పక్షపాతంగా, సురక్షితంగా పరీక్ష జరిగేలా చూసేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేశామని ఏజెన్సీ స్పష్టం చేసింది. అభ్యంతరకరమైన ఛానెళ్లు, ఖాతాలు, కంటెంట్‌ను గుర్తించి, వాటిపై చర్యలు తీసుకునేందుకు సైబర్-క్రైమ్ అధికారులకు నివేదిస్తున్నామని ఎన్‌టీఏ తెలిపింది. NTA ధృవీకరించిన వెబ్‌సైట్ , మాధ్యమాల ద్వారా జారీ చేసిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని అభ్యర్థులందరికీ విజ్ఞప్తి చేసింది.

**NSD**

**---------------------------**

**IMD-WEATHER**

దేశంలోని కర్ణాటక తీర ప్రాంతం, కేరళ, మహేలోని పలు ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈశాన్య భారత దేశం, అండమాన్ నికోబార్ దీవులు, కర్ణాటక, కొంకణ్, లక్ష్యదీప్, పశ్చిమబెంగాల్, ఉప హిమాలయ ప్రాంతాలు సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఈరోజు భారీ వర్షం కురుస్తుందని కూడా పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ ఒడిశా, తెలంగాణ, పశ్చిమబెంగాల్, సిక్కింలో ఉరములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

**---------------------------**

**Saff championship**

గోవాలోని మడ్గావ్‌లో నిన్న జరిగిన SAFF మహిళల ఛాంపియన్‌షిప్ 2026 ఫైనల్ పోటీలో,

భారత్  బంగ్లాదేశ్‌ను 3-1 తేడాతో ఓడించి, ఆరోసారి టైటిల్ ను కైవసం చేసుకుని రికార్డ్ సృష్టించింది.

**NSD**

**--------------------------**

**MANDAVIYA-SAFF CHAMPIONSHIP**

ఈ విజయం సాధించిన భారత బృందాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అభినందించారు. భారత్ ఫుట్ బాల్ కు ఈ విజయం గర్వించదగిన క్షణమని మాండవీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

**--------------------------**

**RS-TDP CANDIDATES**

ఈ నెల 18వ తేదీన జరగబోయే రాజ్యసభ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఎన్. చంద్రరబాబు నాయుడు అభ్యర్తుల జాబితను విడుదల చేశారు. ఈ జాబితలో పారిశ్రామిక వేత్త సాన సతీష్, విద్యావేత్త భాష్యం విద్యాసంస్థల చైర్మన్ బాష్యం రామకృష్ణ, టీడీపీ సోషల్ మీడియా వింగ్ అధినేత చింతకాయల విజయ్ ఉన్నారు.

**NSD**

**--------------------------**

**CBI- BANK FRAUD**

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఏయూ ఫైనాన్స్ మోసానికి సంబంధించిన దర్యాప్తులో భాగంగా.. CBI నిన్న చండీగఢ్, పంచకుల, ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని ఆరు ప్రాంతాలలో సోదాలు నిర్వహించింది. హర్యానా ప్రభుత్వానికి చెందిన ఎనిమిది విభాగాలు, చండీగఢ్ మునిసిపల్ కార్పొరేషన్, క్రెస్ట్ చండీగఢ్‌కు చెందిన రెండు విభాగాలలో జరిగిన 661 కోట్ల రూపాయల

నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ నిధుల మళ్లింపునకు సంబంధించి ఈ కేసు ధర్యాప్తు జరుగుతుంది.

**NSD**

**--------------------------**

**SANJIO DP-I 07.06.2026**

**WORLD FOOD SAFETY DAY**

Health and Family Welfare Minister Jagat Prakash Nadda today reaffirmed the government's commitment to safe and hygienic food for a healthier future. Sharing a social media post on World Food Safety Day, he urged citizens to adopt healthy eating habits and contribute to building a fit and self-reliant India. He reiterated Prime Minister Narendra Modi's message to reduce cooking oil consumption by 10 percent and embrace a balanced diet for better health and a stronger nation.

Every year on 7th of June, the Food and Agriculture Organization of the United Nations and the World Health Organization, together with national authorities, civil society, academia and Other participants around the world mark World Food Safety Day. The Day highlights food safety as a shared right and responsibility, and serves as a powerful opportunity for collective action. This year’s theme, From Problem to Solution - Safe Food Everywhere, highlights the importance of ensuring food safety through cleanliness and scientific practices from farm to plate.

**<><>AMAN/1034**

**SANJIO::LAXMI DP-I 07.06.2026**

**RS-TDP CANDIDATES**

The Telugu Desam Party (TDP) announced its three candidates for the Rajya Sabha elections scheduled to be held on 18th of this month.

TDP National President N. Chandrababu Naidu released the list of candidates, which includes industrialist Sana Satish, educationist and Bhashyam Educational Institutions chairman Bhashyam Ramakrishna, and TDP Social Media wing chief Chintakayala Vijay.

Four Rajya Sabha seats from Andhra Pradesh are set to fall vacant.

Under the alliance arrangement, one seat has been allotted to the Janasena Party, which has nominated Lingamaneni Ramesh as its candidate for the election.

**<>Allu Murali/VIJAYWADA/MAIL/1014**

**SANJIO DP-I 07.06.2026**

**MANDAVIYA-SAFF CHAMPIONSHIP**

Union Minister for Youth Affairs and Sports Dr Mansukh Mandaviya has congratulated the Indian team on lifting the SAFF Women's Championship 2026 trophy. In a social media post, Dr Mandaviya called it a proud moment for Indian football.

**<><>PRIYA/RISHU/0959**

**SHUKLA MP-I 07-06-2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very Heavy rainfall at isolated places over Coastal Karnataka, Kerala and Mahe today. Parts of north-east India, the Andaman and Nicobar Islands, Karnataka, Konkan and Goa, Lakshadweep, Maharashtra, Sub-Himalayan West Bengal, Sikkim, Tamil Nadu, and Puducherry are also likely to experience rainfall during the day. The Weather Agency also predicted thunderstorms and lightning today in places over Andhra Pradesh, Bihar, Jharkhand, Madhya Pradesh, Odisha, Telangana, West Bengal and Sikkim.

Heat wave conditions are expected today in parts of Coastal Andhra Pradesh and Odisha. Warm night conditions are likely to prevail over Odisha tonight.

**PRIYA/0726**

**SHUKLA::DIVYA MP-I 07.06.2026**

**ANUPRIYA PATEL - INTERVIEW**

Minister of State for Health and Family Welfare Anupriya Patel has said that the government is committed to foster a digital health ecosystem

in the country. In an exclusive interview with the Akashvani News, the minister said that India has created over 90 crore unique ABHA identity cards under Ayushman Bharat Digital Mission and over 100 crore digital medical records have been linked up to these ABHA IDs.

**(Byte)**

The interview will be broadcast in our special series 12 Years of the Modi Government today at 7.10 PM on 100.1 MHz Akashvani FM Gold and additional frequencies.

**ADITYA SHUKLA, TALKS UNIT, MAIL/0757**

**SANJIO DP-I 07-06-2026**
**MANDAVIYA-CYCLING**

Union Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya today participated in the 77th edition of "Fit India Sundays on Cycle" initiative in New Delhi this morning. Talking to the media, the Minister said that cycling keeps the planet clean and offers a solution to the major problem of traffic congestion. Mentioning several health benefits of Cycling, Dr Mandaviya urged citizens to join the initiative and embrace the vision of a 'Fit India'.

**S/B- MANSUKH MANDAVIYA**

**<https://x.com/ANI/status/2063448633069162994?s=20>**

**PRIYA/1009**

**SANJIO DP-I 07-06-2026**
**GOVT-LPG**

Government today said that Indian households continue to receive cooking gas at among the lowest prices globally despite a sharp rise in international LPG prices. In a statement, the Petroleum and Natural Gas Ministry said that the Indian cylinder is cheaper than in any neighbouring country and far below the price in advanced economies such as the United States, Australia and Canada. It noted that a beneficiary of the Pradhan Mantri Ujjwala Yojana (PMUY) pays 642 rupees for a 14.2-kg LPG cylinder after receiving a direct benefit transfer of 3 hundred rupees on the first

four refills annually, while the retail price for a general consumer in Delhi stands at 942 rupees.

The Ministry clarified that the price increased after the Saudi CP benchmark for LPG rose by about 46 per cent between February and June this year as the Hormuz disruption tightened Gulf supply, taking the cost of supplying a 14.2 kg cylinder to over 16 hundred rupees. It underlined that the government has absorbed a substantial part of the increase to shield consumers from the impact of volatile global energy markets.

The Ministry highlighted that the effective price paid by Ujjwala beneficiaries remains lower than cooking gas prices in neighbouring countries, including Pakistan, Nepal, Bangladesh and Sri Lanka.

Highlighting energy security measures during the West Asia crisis, the government said India was among the few countries that managed to keep its energy cargoes moving through the Strait of Hormuz despite severe disruptions in maritime traffic. It said there has been no shortage of petroleum products in the country, and LPG bottling and distribution operations have continued normally.

The ministry further added that domestic LPG production was increased by more than 60 per cent during the disruption period, while supplies were also sourced from countries including the United States, Canada and Algeria to ensure uninterrupted availability.

**<<<>>> PRIYA/0938**

**SANJIO DP-I 07.06.2026**

**CBI- BANK FRAUD**

The Central Bureau of Investigation (CBI) yesterday conducted searches at six premises at Chandigarh, Panchkula and Delhi- NCR region in connection with the ongoing investigation with IDFC First Bank and AU Finance fraud case. The case is related to 661 crore rupees misappropriation fraud and siphoning of the government funds in eight departments of Haryana government and two departments of Municipal Corporation Chandigarh and CREST Chandigarh.In a statement, CBI said that the search operations were carried out at residential premises of senior public servants of Haryana Cadre and a private consultant firm and its Director in connection with irregularities committed and with regard to

receipt of proceeds of crime. During investigation evidences have surfaced suggesting that the public servants had colluded with bank officials and had facilitated in opening of accounts, transfer of funds and subsequent diversion thereof.

According to the agency, fraud is leading to misappropriation of 661 crore rupees. After completing the initial investigation, CBI has already filed the first chargesheet in the case detailing the role of public servants of two departments.

**<><>AMAN/1121**

**SANJIO DP-1**

**07.06.2026**

**INDIA-INDONESIA MEETING**

External Affairs Minister Dr S Jaishankar today said that the joint commission between India and Indonesia is convening after a gap of four years, and it is essential to acknowledge that significant advancements in bilateral relations have been made during this time. External Affairs Minister made these opening remarks while co-chairing India-Indonesia Joint Commission Meeting in New Delhi. He said that both nations celebrated the 75 years of establishment of bilateral ties last year. Dr Jaishankar said that he is looking forward to in-depth conversations about the entire range of bilateral cooperation, including political, defense, security, maritime, trade and investment, health, pharmaceuticals, food security and tourism, education, and cultural cooperation.

**BYTE- Dr Jaishankar**

**<><>AMAN/1153**